ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 07 ఏప్రిల్, 2026 | పేజీలు : 06

## కోరుట్లలో సివిల్ సప్లయ్, రెవెన్యూ శాఖ మెరుపు దాడులు



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆర్.రాధ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి కిట్టయ్య తాము బర్రెలు కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి




## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



వివరాలు మెయిన్‌లో...

## అర్హులైన ప్రతీ కుటుంబానికీ
# సంక్షేమ పథకాలు



వివరాలు మెయిన్‌లో...

## పోలీసు సేవలను వినియోగించుకోవాలి




వివరాలు మెయిన్‌లో...

## ఉచితకంటి ఆపరేషన్ బస్సును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 3,4 తేదీల్లో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష అనంతరం కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వారికి కేటాయించిన తేదీల ప్రకారం హైదరాబాదు పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ అవసరమైన వారిని తీసుకెళ్తున్న బస్సును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ వెంట ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్,సింగల్ విండో మాజీ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కుక్కల చందు,దేవేందర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో 33/11 కె.వి నూతన సబ్ స్టేషన్ కి సోమవారం భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,సీనియర్ నాయకులు నాగినేని జగన్మోహన్ రావు తోపాటు సబ్ ఇంజనీర్, ట్రాన్స్ కో ఏఈ రాజేందర్ పాల్గొని సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశాత్రాజ్ పల్లితో పాటు పరిసర గ్రామాల్లోని రైతులకు సాగునీటి కోసం,గృహ అవసరాలకు తక్కువ వోల్టేజ్ సమస్యలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి సంపత్, ఉపసర్పంచ్ బోడ శ్యామల బాపు,ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్ బుచ్చంరావు,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ యాదగిరి రావు,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్,సీనియర్ నాయకులు తూటి రఫీ,తాటిపాముల శంకర్,వారి తోపాటు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో విద్యుత్ మోటార్ ఏర్పాటు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఉన్న బోర్ మోటార్ చెడి పోవడంతో గ్రామస్తులకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తుతుండగా సర్పంచ్ ఊట్ల చరణ్ ఆధ్వర్యంలో సోమవారం నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్జుబ్యూఎస్ ఎఇ కీర్తన, శ్రీధర్ తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## వేసవి కాలంలో జాగ్రత్తలు తప్పక పాటించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** వేసవికాలంలో ఎండలు,ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పక పాటించాలని ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు అన్నారు. డాక్టర్ అమరేందర్ రావు సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపక్షం దిన పత్రిక విలేకరితో తెలిపినముఖ్యమైన జాగ్రత్తలు ఇలా ఉన్నాయి.

**డీహైడ్రేషన్ నివారణ :** దాహం వేయకపోయినా రోజూ తగినంత (సుమారు 3 నుండి 5 లీటర్లు) నీరు తాగాలని, అలాగే కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజ పానీయాలు తీసుకోవడం వల్ల శరీరానికి మినరల్స్ అందుతాయని అన్నారు.

**ఆహార నియమాలు :** పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. నూనెలో వేయించిన, మసాలా ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిదని తెలిపారు.

**దుస్తుల ఎంపిక :** తేలికపాటి, వదులుగా ఉండే కాటన్ (నూలు) దుస్తులు ధరించాలి. ఇవి చెమటను పీల్చుకుని శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. తెలుపు లేదా లేత రంగు దుస్తులు ఎండను తక్కువగా గ్రహిస్తాయి.

**బయటకు వెళ్లేటప్పుడు :** ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది, కాబట్టి ఆ సమయంలో బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా సన్ గ్లాసెస్ వాడాలి.

**చర్మ సంరక్షణ:** ఎండ వల్ల చర్మం కాలిపోకుండా (సన్ బర్న్) ఉండేందుకు సన్ స్క్రీన్ లోషన్లు వాడటం మరియు చర్మంపై రాషెస్ రాకుండా చెమట పట్టిన బట్టలను వెంటనే మార్చడం చేయాలి.

**ప్రత్యేక జాగ్రత్తలు :** చిన్న పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలు వేసవి తాపానికి త్వరగా గురయ్యే అవకాశం ఉన్నందున వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యుడు అమరేందర్ సూచించారు.

## నారాయణపూర్ గ్రామంలో నాణ్యత లేని సిసిరోడ్డు పనులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్డు పనులు నిర్వహిస్తున్నారని గ్రామ పాలకవర్గం మారోపించారు.నారాయణపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన ఉన్న సమయంలో సిసి రోడ్ల పనులకు తీర్మానాలు తీసుకొని గతంలో పనులు చేయక గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి, పంచాయతీరాజ్ వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సదర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన సర్పంచ్ గుడుగుల సతీష్, వార్డు సభ్యులు సదరు సదర్ కాంట్రాక్టర్ ను సమాచారం లేకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు అని ప్రశ్నించగా గ్రామ పాలకవర్గానికి సమాచారం ఇవ్వాల్సినఅవసరం లేదని అనడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ నాయకులు ఇలాగే పనులు చేస్తారా మేడం కోసం మెరుపు,గ్రామ పాలకవర్గం పనులు పరిశీలించగా నాణ్యత లేని పనులు చేస్తున్నారని ఏ అధికారి పర్యవేక్షణ లేకుండా పనులు చేస్తున్నారు.కంకర సిమెంట్ తక్కువగా పోస్తూ ఇసుక ఎక్కువగా పోస్తున్నారు ఇది ఏమని ప్రశ్నించగా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని బెదిరిస్తున్నారని తెలిపారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గ్రామ పాలకవర్గానికి కనీసం సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తూ దురుసుగా ప్రవర్తించిన కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పాలకవర్గం కోరుచున్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆయుష్ వైద్యులతో కలిసి తన కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 10, 2026 (శుక్రవారం) రోజున ఉదయం 6:30 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు ఉదయం 9:30 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని ఆయుష్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సరైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సరైన ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున వాక్ థాన్ కార్యక్రమం ను ఐ టి ఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఫుడ్ సేఫ్టీ డే, నిర్వహించుకున్నామని, ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా,హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ ల తనిఖీ నిర్వహిస్తామని,సరైన ఆహారం సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, జంక్ ఫుడ్ మానేసి తక్కువ ఉప్పు,తక్కువ చక్కెర వాడాలనీ, మనం తినేఆహారం లో ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలనీ,వంటల్లో అధిక ఆయిల్ వాడడం ప్రమాదమని, బయట ఫుడ్ కంటే ఇంటి ఆహారం మంచిదనీ,ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజ గోపాల్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, పి హెచ్ సి రాఘవపూర్,పి హెచ్ సి రాగినేడు, యు పి హెచ్ సిపెద్దపల్లి ఎ ఎన్ ఎమ్ లు, ఆశలు, ఇతర వైద్య సిబ్బంది, కస్తూరిబా, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి :జిఎంలు

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, లు అన్నారు. సోమవారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించే ఉచిత డ్రోన్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, లు ముఖ్య అతిథులుగా పాల్గొని, శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్ముందు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగం చాలా అవసరమని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు.అనంతరం మోడల్ రూమ్, నూతనంగా నిర్మిస్తున్న ట్రైనింగ్ గ్యాలరీ లను సందర్శించి, పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.వి. సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు వెంకటేశ్వర రావు,అభ్యర్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లి హరీష్ రావు మాట్లాడుతూ1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన ఈ పార్టీ, నేటితో 46 ఏళ్లు పూర్తి చేసుకుని 47వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,పెయ్యల కుమార్, తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దేశ అభివృద్ధిలో బిజెపిదే కీలక పాత్ర

బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

జెండా ఆవిష్కరించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**భారతదేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీల కీలకపాత్ర అని పెద్దపెల్లి జిల్లా మాన్ కి బాత్ కన్వీనర్ బిజెపి సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారంభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల రోడ్డులో గల బిజెపి కార్యాలయం వద్ద బిజెపి సీనియర్ నాయకులు, పెద్దపల్లి జిల్లా మన్కి బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. రాబోవు కాలంలో పెద్దపెల్లి జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని అన్నారు ఆదిశగా బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా,మండల,మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి పంపులకు మరమ్మతులు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సందరెల్లి ఎస్టీ కాలనీలో వేసవికాలంని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యగా చెడిపోయిన చేతి పంపులకు సోమవారం సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య ఆధ్వర్యంలో మెకానిక్ అఫ్జల్ తో మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూచేతి పంపు చెడిపోవడంతో కాలనీవాసులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీంతో మెకానిక్ అఫ్జల్ చేతి పంపులోని పైపులు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. చేతి పంపుల ద్వారా నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాలనీవాసులు ఉన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ప్రజాపక్షం /పెగడపల్లి : మండలంలోని ఐతిపల్లి గ్రామంలో సోమవారం పశువు లకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివా రణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య మరియు పశువైద్యాధికారి డాక్టర్ హేమలత కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వర్షాకాలం మరియు వాతావరణ మార్పుల సమయంలో పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. గ్రామం లోని ఆవులు, గేదెలు మరియు దూడలకు తప్పనిసరిగా టీకాలు వేయించి, పశువుల మరణాలను అరికట్టాలని కోరారు. .ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మతిన్, వినీత్, జానీ పాషా, వంశీ మరియు రైతులు జిట్టవేణి మల్లేశం,తాటికంటి రాజయ్య,జిట్ట వేణి మల్లయ్య, అడాల లక్ష్మి రెడ్డి, నల్లల బుచ్చయ్య,రాగి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్‌గా ఉప్పులేటి నరేష్

ప్రజాపక్షం /పెగడపల్లి:పెగడపల్లి మండల పరిధిలోని ల్యాగలమర్రి గ్రామంలో నూత నంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీని సోమవారం అంబే ద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ గా ఉప్పులేటి నరేష్, వైస్ చైర్మన్ గా కల్లెపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి నర్సయ్య, కార్యదర్శిగా లింగంపెల్లి రాజయ్య, సహాయ కార్యదర్శి కల్లెపెల్లి తిరు పతి, సంయుక్త కార్యదర్శులు లింగంపల్లి అంజయ్య,ఎల్పుల శ్రీనివాస్, ప్రచార కార్య దర్శులు గంధం జగన్, ఉప్పులేటి తిరు పతి,కార్యవర్గ సభ్యులుగా రమేష్, దేవయ్య, అంజయ్య, మొండయ్య, చిన్న దేవయ్య, కొండ స్వామి భూమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావే శంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వడ్లూరి పెద్ద లింగయ్య, సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలపై సిసిఎస్ మెరుపుదాడి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :అ క్రమ మొరం తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. సోమవారం పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది నందిపేట్ పోలీసు స్టేషన్ పరిధి లోని పలుగుట్టలో అక్రమ మొరం తవ్వకా లపై మెరుపుదాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయో గిస్తున్న మూడు టిప్పర్లు, రెండు జేసిబి యంత్రాలు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసు కున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనా లను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషన రేట్ పరిధిలో ఎవరైనా అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నట్టు తెలిసినా వారిపై పోలీ సులు కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు కమిషనర్ హెచ్చరించారు.

## బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి : అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అందించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో సోమవారం హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్.పి.వీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలని తెలిపారు.బాలికల తల్లి దండ్రుల సమ్మతితోనే టీకా వేయడం జరుగుతుందని, టీకా అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాతే పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సురక్షితమైందని, ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన బాలికలంద రికీ వ్యాక్సినేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇక వేడి తరంగాల (హీట్ వేవ్) నేప థ్యంలో ప్రజలు అవసరం ఉన్నప్పుడే బయటకు రావా లని, అనవసర ప్రయాణాలను నివారించాలని కలెక్టర్ సూచించారు. తగినంతగా నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలని, పత్తి (కాటన్) దుస్తులు ధరించాలని తెలిపారు.అలాగే రాబోయే వర్షాకాలంలో డెంగ్యూ కేసులు తగ్గించే దిశగా ముందస్తు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళి కను సిద్ధం చేసి అమలు చేయాలని సూచిం చారు.హెచ్.పి.వీ టీకా వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లి దండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించి, అధిక సంఖ్యలో బాలికలు టీకా తీసుకునేలా చూడాలని తెలి పారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈవో నరేందర్, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,విద్యాశాఖ అధికా రులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్




ప్రజాపక్షం/జగిత్యాల టౌన్: గ్రీవెన్స్ డే ద్వారా బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేబడుతున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ ప్రధాన కార్యా లయం లోసోమవారం ప్రజల సౌకర్యార్థం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీ దారుల వద్ద ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.

## ఆదిలాబాద్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్:ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యలయంలో సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మా నందం పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. అతి తక్కువ మంది సభ్యులతో ప్రారంభమైన బీజేపీ, నేడు కోట్లాది మంది కార్యకర్తలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం గర్వకారణమని అన్నారు. దేశం కోసం సరిహద్దుల్లో సైనికులు ఎంత అంకితభా వంతో పనిచేస్తారో, బీజేపీ కార్యకర్తలు కూడా అదే నిబద్ధ తతో ప్రజల కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. పార్టీ బలానికి అసలైన మూలస్తంభాలు కార్యకర్తలేనని వారు స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ రోజురోజుకూ బలప డుతోందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు. ప్రజల విశ్వాసంతో రాష్ట్రంలో పార్టీ మరింత విస్తరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్, వేద వ్యాస్, జోగు రవి, రాజు, రాకేశ్, సాయి, జీవన్, శ్రీకాంత్, సతీష్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## కందులు అమ్మేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం: రైతు మృతి



ప్రజాపక్షం/ తలమడుగు:తలమడుగు మండలం కూచు లపూర్ గ్రామంలో సోమవారం విషాదం నెలకొంది. పండించిన కందులను విక్రయించేందుకు మహారాష్ట్రలోని ఇంగంఘాట్‌కు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో రైతు ఆనంద్(40) దుర్మరణం పాలయ్యారు. సమాచారం ప్రకారం .. ఆనంద్ తన పంటను విక్రయించేందుకు మ్యాక్స్ వాహనంలో వెళ్తుండగా, మార్గమధ్యంలో ఒక్కసా రిగా వాహనం టైరు పేలిపోయింది. దీంతో నియంత్రణ కోల్పోయిన వాహనం పల్టీ కొట్టడంతో, ఆనంద్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. రైతు మృతితో కూచులపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సిఎం సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జరిగి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం పిప్పి రిలో జరుగబోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు మంచిర్యాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని అన్ని వార్డుల నుండి కార్పోరేటర్ల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు బస్సులు, ఇతర వాహనాల ద్వారా తరలివెళ్ళారు. ఉదయం నుండే కార్యకర్తలు, ప్రజలు వార్డుల నుండి బస్సుల ద్వారా కార్పోరేటర్లు, ముఖ్యనాయకులు సిఎం సభకు తరలి వెళ్ళారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న రెడ్డి ప్రభుత్వం

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రెడ్డి ప్రభుత్వం వ్యవహ రిస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్య టన నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్మల్ జిల్లా అధ్య క్షుడు గినిసాయి మోహన్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. ప్రజాసమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్తారనే భయం తోనే ప్రభుత్వం ఇలాంటి ముందస్తు అరెస్టులతో ప్రశ్నించే గొంతు లను నొక్కలేరని పేర్కొన్నారు. నిర్భంధాలు మా పోరాట పటిమను ఇంకా పెంచుతాయే తప్ప తగ్గించవని, పోలీసులు వెంటనే సాయి మోహన్ ని విడదల చేయాలని డిమాండ్ చేస్తు నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచి ర్యాల జిల్లా నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా మాజీ సర్పంచుల అరెస్ట్

ప్రజాపక్షం/ నేరడిగొండ:పిప్పిరిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, పలు వురు మాజీ సర్పంచులను సోమవారం ఉదయం పోలీసులు ముంద స్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో మహేందర్ జాధవ్, కొమురం జంగా, సోలంకి గీత కరణ్ సింగ్, హంస భాయ్ యాదవ్రావ్, గంగామణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మహేందర్ జాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంత పాలన కొన సాగుతోందని, అందుకే శాంతియుత నిరసనలకు కూడా తావులే కుండా అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేసినప్పటికీ, ప్రభుత్వం బిల్లులను పెండింగ్‌లో ఉంచడం వల్ల మాజీ సర్పంచులు స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొ న్నారు.

## దేశ సేవే బిజెపి ధ్యేయం

ప్రజాపక్షం/ తలమడుగు:దేశ సేవనే ధ్యేయంగా, భరత జాతి గౌర వాన్ని కాపాడే సంకల్పంతో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని బీజేవైఎం మండల అధ్యక్షుడు దత్తాజీ కిరణ్ అన్నారు. సోమవారం తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన బీజేపీ, ఎందరో మహనీయులను దేశానికి అందించిందని కొనియాడారు. క్రమశిక్షణ కలిగిన కార్యక ర్తల కృషితోనే పార్టీ ఈ స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆడెపు శ్రీనివాస్, శనం శ్రీని వాస్, పిట్ల శేఖర్, చింతల రాజు, రేగుల మోహన్, ఒన రవి, పోతు గంటి అశోక్, సిపతి నగేష్, శాగంటి విష్ణు, దశరథ్, సతీష్, భూమన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం







ప్రజాపక్షం/ నేరడిగొండ:నేరడిగొండలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**భీమ్‌గల్** :మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొండ గోదావరి బీజేపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రవీందర్, లక్ష్మణ్‌గౌడ్, నవీన్, ప్రవీన్, ప్రేమ్‌చంద్, గంగాధర్, నవీన్, హరిప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

**మాక్లూర్** :మండల కేంద్రంలో 47వ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం బీజేపీ నాయకులు మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధ్యక్షురాలు గంగోని మదారి మమతా ఘనంగా ఘనంగా నిర్వహించి మాట్లాడారు. వారసత్వ రాజకీయాలు తమ పార్టీలో ఉండవని, కష్టపడిన కార్యకర్తలను కడుపున పెట్టుకునే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. కార్యక్రమంలో పాలవు రాజు, 2వ డివిజన్ కార్పొరేటర్ మారంపల్లి మోహన్, ముల్లంగి సర్పంచ్ ధర్మపతి, నాయకులు సంతోష్, రాజేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్, శివలాల్, విజయ్‌రావు, నర్సింగ్‌రావు, హన్మగౌడ్, మహిపాల్, శ్రీనివాస్, రాజేశ్వర్, అర్జున్, సిసింద్రీ, చిన్నయ్య పాల్గొన్నారు.

**జమ్మికుంట**:భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సోమవారం జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు స్వీట్ పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, గణపతి ఊడుగుల మహేందర్, బచ్చు శివకుమార్, పరశురాం, కొమ్ము అశోక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇల్లందకుంట**:కేంద్ర, రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలం కేంద్రంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించుకోవడం జరిగింది. బిజెపి జెండా ఆవిష్కరణ అనంతరం సాధారణ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేస్తూ గవర్నమెంట్ హాస్పటల్లోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం, నేషనల్ ఫస్ట్, జాతి సమైక్యత, విలువలతో కూడిన రాజకీయం, అంత్యోదయ పథకం వంటి సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6వ తేదీన దేశసేవకై పురుడు పోసుకున్న భారతీయ జనతా పార్టీ నేటికీ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఇల్లందకుంట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, అబ్బీడి తిరుపతి రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, రామంచ సంపత్, ఉప్పు దుర్గయ్య, గురుకుంట్ల సంజీవ్, సోమిడి సురేందర్, చీపతి శ్రీకాంత్, కోడం భరత్ పాల్గొన్నారు.

**రాయికల్** : రాయికల్ మండలం కట్టాపూర్ గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు సల్లూరి తిరుపతి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అన్నారు.భారత మాత చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏకాత్మ మానవవాద సిద్ధాంతిక పునాదులపై ఏర్పడి, దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అకుంఠిత దీక్షతో కృషి చేస్తూ, సమస్యలు పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తూ, దేశానికీ పునర్వైభవం తీసుకొచ్చి, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విశ్వవ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ కుర్ర గణేష్, నర్సయ్య,దిశ కమిటీ సభ్యులు బిక్కు , నల్లూరి తిరుపతి,మదం మల్లేష్, భారతపు నర్సయ్య, ఇట్నేని అనిల్, భారతపు అని ల్,రంజిత్,సిద్దు, తిరుపతి, గంగన్న, బుచ్చన్న ,చంద్ర ం,మల్లయ్య, బుచ్చి రెడ్డి,నరేష్, నితిన్,రాజన్న,నరేందర్, స త్తన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాజా మా జీ భూపతిపూర్ పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీందయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాల స్ఫూర్తితో ఏకాత్మ మానవతావాదం, అత్యోదయ సిద్ధాంతంతో దేశాభివృద్ధికి శ్రమిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ అవతరించిందని అన్నారు. భూపతిపూర్ బీజేపీ పార్టీ వార్డ్ మెంబర్లు మంత్రి కొమరయ్య, ఏనుగు హరిత గంగారెడ్డి, గుగ్గిళ్ల రమ్య రాజశేఖర్,నాయకులు మంగళారపు లక్ష్మీ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్** : మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు భారతీయ జనతా పార్టీ పథకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైన ఆశయాల సాధన కోసం పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ పండిత్ దీన్ దయాల్ చేసిన త్యాగాలను కొనియాడారు.జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి , మండల అధ్యక్షుడు లవంగ శివ, ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి, సీనియర్, పట్టణ అధ్యక్షుడు ముష్కరి రాజు కుమార్, నాయకులు రాజారం నర్సారెడ్డి, మనోజ్ రాజు రాజేందర్ రాజశేఖర్, ఉన్నారు.

**గొల్లపల్లి** : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు ,చెవుల మధ్య శేఖర్ మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ అంటే కేవలం ఒక కుటుంబమో ఒక వ్యక్తో లేదా ఒక వర్గంకోసమో పనిచేస్తున్న పార్టీ కాదు ప్రతి ఒక్క భారతీయుడి ఆకాంక్షల సాకారం కోసం దేశం, ధర్మం మాత్రమే కేంద్రంగా పనిచేస్తున్న కార్యకర్తల ,కృషి క్రమశిక్షణ అంకితభావమే పార్టీ విజయానికి మూల కారణమని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి దుస ప్రశాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బైరం రాజన్న, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గుంటుకుల జగదీష్, పట్టణ అధ్యక్షులు సంఘం కళ్యాణ్, సీనియర్ నాయకులు బైరం నారాయణ,కనుకుంట్ల రాంరెడ్డి,మరికంటి రవి, బుర్రవేణి తిరుపతి,నరసాని అనిల్ రెడ్డి,చెవుల మద్ది కార్తీక్ ,భీమ జలపతి పార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట**:బీజేపీ పార్టీ నలభై ఏడోవ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం పార్టీ జెండాను మండల శాఖ అధ్యక్ష తన ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో రేపాక రాంచంద్రారెడ్డి,మండల ప్రధానకార్యదర్శి దాసరిగణేష్,పట్టణ అధ్యక్షులు ,మహేష్,నాగరాజుగౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపర దానకర్ణుడు ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్** :నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అర్బన్ ప్రజల అవసరాలకు అనుగుణంగా అడిగిందే తడవుగా అపర దాన కర్ణుడుగా వ్యవహరిస్తారని నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్ అన్నారు. సోమవారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల మధ్యాహ్న బోజనాన్ని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సహకారంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు విధి నిర్వహణలో ఉంటూ సకాలంలో భోజనం చేయాలన్న సదుద్దేశంతో విలేకరులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని అడిగిందే తడవుగా వెంటనే వేసవి ఆరంభం నుండే ఈ మధ్యాహ్న భోజనాన్ని అర్బన్ ఎమ్మెల్యే ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమన్నారు. వేసవి తాపం ఎక్కువవుతున్న సందర్భంలో కొందరు విలేకరులు చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి తమ విధి నిర్వహిస్తున్నారని, వారందరికి వేసవిలో మధ్యాహ్న భోజనం కొరకు తమ తమ గ్రామాలకు వెళ్ళి రావాలంటే కష్టతరమైన పరిస్థితులలో అర్బన్ ఎమ్మెల్యేవిలేకరుల బాధలు గ్రహించి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విలేకరుల పట్ల వారికున్న అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. దీన్ని ప్రెస్‌క్లబ్ విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి సుభాష్ వాగ్మారే, సీనియర్ జర్నలిస్టులు బొబ్బిలి నరసయ్య, రాజేష్, కర్ర రమేష్, శ్రీనివాస్, పిటి శ్రీనివాస్, శ్రీకాంత్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక విహారయాత్రలో భీమ్‌గల్ విద్యార్థులు



**ప్రజాపక్షం/భీమ్‌గల్** :మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులను పారిశ్రామిక విజ్ఞాన విహార యాత్రలో భాగంగా సోమవారం రుద్రూర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వ్యవసాయంలో ఆధునికంగా పిల్లలకు పరిచయం చేశారు. వ్యవసాయ ఆధునిక పనిముట్ల వినియోగంపై అక్కడి శాస్త్రవేత్తలు పిల్లలకు కూలంకషంగా వివరించడం జరిగిందని అనంతరం పిల్లలను బాసరలోని త్రిబుల్ ఐటి సందర్శించి ఉన్న వసతులు బోధనకు సంబంధించిన అంశాలపై పిల్లలకు అక్కడి సిబ్బందితో తెలియజేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ స్వామి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జాన్‌విల్సన్, రాములు, భూమేశ్వర్, వాసుదేవ్, మురళి, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ రాహుల్, గీతిక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీరోజు వ్యాయామం అలవాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్** :ప్రతిఒక్కరూ సమతుల్యా ఆహారం, ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మెడికవర్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఆనంద్ మాలు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా డబ్ల్యుహెచ్ఓ పిలుపునకనుగుణంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరముందని మెడికవర్ వైద్యులు తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో మార్పులతో మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఆనంద్ మాలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సమతూల్య ఆహారం తీసుకోవటం, ప్రతిరోజు వ్యాయామం చేయటం అలవాటు చేసుకోవాలన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కార్యకరమంలో వైద్యులు అంజలి, యజ్ఞ, సెంటర్ హెడ్ స్వామి, వినయ్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి పట్టుబడ్డ ఇద్దరికి జరిమానా, జైలుశిక్ష



**ప్రజాపక్షం/భీమ్‌గల్** :భీమ్‌గల్ పిఎస్‌లో డ్రంకెన్ అండ డ్రైవ్ చేస్తూ పట్టుబడ్డ నలుగురిని ఆర్మూర్ కోర్టులో సోమవారం హాజరుపర్చగా ఇరువురికి ఒక్కొక్కరికి పది వేల జరిమానా అలాగే దండ్ల గంగాధర్‌కు నాలుగు రోజుల, గుగులోత్ హన్మంత్‌కు వారం రోజుల జైలుశిక్ష విధించామన్నారు. వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

## గూడూరు సిఐను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వర్సు వినయ్ కుమార్ ని స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకలు సోమవారం మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ఉపసర్పంచ్ చంటి స్వామి బీరం శ్రీపాల్‌రెడ్డి రసూల్ రాసమల్ల యాకయ్య తదితరలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి సంపత్ నియామకం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి (డిసిసి) ప్రధాన కార్యదర్శి శివరాత్రి సంపత్ నియామకం అయ్యారు. కాంగ్రెస్ జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శివరాత్రి సంపత్ మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళినాయక్ ఎంపి పోరిక బలరాం నాయక్ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య ఉమా మాజీ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి మాదవపెద్ధి రమేష్ చందర్ రెడ్డి ప్రదీప్‌రెడ్డి మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని పార్టీ ఆశయాలు ప్రజల్లోకీ తీసుకెళ్లేందుకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జనౌషది కేంద్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రా టరంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ జనరిక్ మందుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సాధారణ ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పిఏసిఎస్ సభ్యులు, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండ ల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రవి కుమార్ పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బిజెపి నాయకులు ఉ పేందర్ రెడ్డి, నిరంజన్, దేవరా జ్, సంతోష్, కృపాకర్, శంకర్, చందు, అశోక్, వంశీ, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి పార్టీ నాయకులు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని షాపల్లిలో బీజేపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షాపల్లి గ్రామశాఖ అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు కార్తీక్, ప్రేమ్ గౌడ్, వెంకటేశ్వర్లు, నగేష్ గౌడ్, రాజు, వలిబాష, రవి, స్వప్న,, శంకర్, దినేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు బస్వ భాస్కర్ ఆద్వర్యంలో బాజాపా జెండా ఆవిష్కరించి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు అన్వేష్, సీతారాం పురం వార్డు మెంబర్ మహే ష్, నాగరాజు, సుధాకర్, లింగమేశ్వర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు నియోజకవర్గ కోసం అఖిలపక్ష ఉద్యమం ముమ్మరం

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కేంద్రంలో గూడూరు నియోజకవర్గ ఏర్పాటు కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సమావేశం ర్యాలీ నిర్వహించారు.కన్యాకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈసమావేశానికీ వివిధ రాజకీయ పార్టీల నాయకలు సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ప్రతినిధులు ప్రజా



సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో అనంతరం అఖిలపక్ష నాయకులు భారీ ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికీ చేరుకోని తమ డిమాండ్లను తెలియాస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా నాయకలు మాట్లాడుతూ గూడూరు ప్రాంత ప్రజల అత్మగౌరవానికి ప్రతీకగా నియోజక వర్గం ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు.గూడూరు ప్రాంతం భౌగొళిక పరిపాలనా పరంగా అనుకూలతలు కలిగి ఉందని ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు వాణిజ్య కేంద్రాలు రవాణా సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. అందువల్ల గూడూరును నియోజకవర్గన్ని ప్రకటించే వరకు దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఈ ఉద్యమానికి మద్దతు తెలినాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తింగారెడ్డి బీరవేల్లి భరత్ కుమార్‌రెడ్డి మాజీ జడ్పిటీసి ఖాసీం వేం వెంకటకృష్ణరెడ్డి లింగాల సుధీర్‌రెడ్డి మాజీ ఎంఈవో చీర బిక్షపతి కొమ్మాలునాయక్ గూడూరు మండల సీనియర్ నాయకలు కత్తి స్వామి మేరెడ్డి సురేందర్ మాజీ ఎంపిటీసి సమ్మక్క రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి



**ప్రజాపక్షం/తొర్రూరు :** క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఫత్తేపురం గ్రామ సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఫత్తేపురం గ్రామంలో సోమవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మొబైల్ హ్యాండిల్ ఎక్స్‌రే యంత్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ మిషన్ ద్వారా 31 మందికి పరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌ఓ కుసుమ విద్యాసాగర్, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, సర్పంచ్ మాధవరెడ్డిలు మాట్లాడుతూ పంచాయతీల్లో వెయ్యి మంది జనాభా ప్రాతిపదికన టీబీ ముక్త్ పంచాయతీలుగా, ఒకటి కంటే ఎక్కువ కేసులున్న వాటిని సిల్వ ర్ పంచాయతీలుగా, కేసులు లేని వాటిని గోల్డ్ పం చాయతీలుగా ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. క్షయ వ్యాధి బారిన పడినవారు క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే క్షయవ్యాధిగా అనుమానించి సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జ్యోతి, సందీప్, జితేందర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీలపై జాతీయ ఎస్టి కమిషన్ కీలక సిఫారసులు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ ములుగు భూపాలపల్లి జనగాం హన్మకొండ వరంగల్ జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన పంచాయతీ సెక్రటరీల స్థానచలనాలు పరిపాలనా పరంగా సానుకూల పరిణామమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభిప్రాయపడ్డారు. ఈచర్యల ద్వారా గ్రామీణ పరిపాలనలో పారదర్శకత బాధ్యతాయుతత పెరుగుతాయని ఆయన పేర్కోన్నారు. దీర్ఘకాలంగా ఒకే పంచాయతీలో పనిచేస్తున్న సెక్రటరీలు స్థానిక రాజీయ ప్రభావాలకు లోనయ్యే అవకాశాన్ని ఈ బదిలీలు తగ్గిస్తాయని తద్వారా అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని ఆయన సృష్టం చేశారు.పంచాయతీరాజ్ శాఖ తీసుకున్న ఈనిర్ణయానికి సంబంధిత అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇటీవల జరిగిన బదీల నేపథ్యంలో కొంత మంది పంచాయతీ సెక్రరీలు తమ స్వగ్రామాలకు దూరంగా నియమితులవడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని పేర్కోన్నారు.ఈవిషయంపై పలు సెక్రరీలు జాతీయ ఎస్టీ కమిషన్‌కు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు.ఈసందర్భంలో సంబంధిత సెక్రటరీలు అదే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సమీప మాండలాలకు బదిలీ చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ముఖ్యంగా ఎస్‌సి ఎస్‌టి ఇతర బలహీన వర్గాలకు చెందిన ఉద్యోగుల సమస్యలను పరిగణలోకి తీసుకుని మానవీయ దృష్టితో చర్యలు తీసుకోవాలని సూచించింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మాదిరిగా పంచాయతీ సెక్రటరీల బదీలీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కమిషన్ సూచించింది. ఈ విధానంతో పంచాయతీలకు కేటాయించే నిధులు రాజకీయ ప్రభావాలకు అతీతంగా పారదర్శకంగా వినియోగం అయ్యు అవకాశలు పెరుగుతాయని వెల్లడించింది.

## శాంతి భద్రతల బలోపేతానికి సిసి కెమెరాల ఏర్పాటు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రామంలో శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఈ సీసీ కెమెరాల ఏర్పాటు పనులను స్థానిక ఎస్ఐ రాజుతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని నేరరహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పోలీసుల సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధి, మెరుగైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఏఎస్ఐ రమేష్, ఉప సర్పంచ్ ఎండీ షన్న, వార్డు సభ్యులు నవీన్, అందె అరుణ్, వెంకన్న, ప్రేమలత, ధర్మేందర్, అండాలు వెంకన్న, సాయి, దుర్గాసాయి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలను ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. సోమవారం జీపీ కార్యదర్శి ఆంజనేయులుతో కలిసి ఆమె మార్కెట్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. ముఖ్యంగా మహిళల కోసం మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ దీపాలు, గ్రౌండ్‌లెవెలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అందె అరుణ్ కుమార్, వెంకన్న, ప్రేమలత, ధర్మేందర్, సురేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దాడుల సంస్కృతిని మానుకోవాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గజ్వేల్‌లో మాజీ సీఎం క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు జరిపిన దాడి అత్యంత హేయమైన చర్య అని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎంపిపి వై కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించకపోవడం పట్ల, నిరంకుశ వైఖరికి నిదర్శనమే ఈ దాడి అని ఆయన అన్నారు. ప్రజలు సరియైన సమయంలో, సరియైన నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## జగన్ నాయకుల గూడెం గ్రామంలో మద్యం నిషేధంపై ఏకగ్రీవ తీర్మానం

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని జగన్ నాయకుల గూడెం గ్రామంలో మద్యం నిషేధంపై గ్రామస్తులకు కీలక నిర్ణయం తీసుకున్నారు.సోమవారం గ్రామ సర్పంచ్ సోలం రాధ సాగర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సమావేశంలో ఈఅంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామపెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గోని గ్రామంలో మద్యం వినియోగం వల్ల ప్రజలు ఆరోగ్యపరంగా సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం అలవాటుతో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని కుటుంబాలపై సమస్యలు పెరుగుతున్నాయని అభిప్రాయడ్డారు. గ్రామంలో పూర్తి స్థాయి మద్యం నిషేధం అమలు చేయాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈనిర్ణయాన్ని ఉల్లంఘంచే వారిపై రూ 5000 జరిమానా విధించాలని కూడా నిర్ణయించారు. ఈ గ్రామ సభలో గ్రామ పెద్దలు పెనుక వేవేందర్ శ్రీను, రమేష్, రామ్మూర్తి పాల్గొన్నారు.